మహాన్ న్యూస్

## స్మోకింగ్ ఆరోగ్యానికి చేటు( నష్టం). అని తెలిపిన సొంటి రెడ్డి పున్నారెడ్డి కాంగ్రెస్.

మ హన్ న్యూస్ మార్చి 11 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని మాజీ టిపిసిసి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సొంటి రెడ్డి పున్నారెడ్డి స్మోకింగ్ అలవాటు ఉన్న ఉన్నవారికి ఈరోజు నుండి నో స్మోర్టింగ్ డే అని పొగ తాగడం ఆరోగ్యానికి హానికరం మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మన కుటుంబం కోసం ఈ అలవాటును వదిలేద్దాం ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కలసి ముందుకు సాగుదాం అని కాంగ్రెస్ మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి రెడ్డి గారు నియోజకవర్గం ప్రజలకు పేరుపేరునా తెలియజేశారు. ఈరోజు నుండి స్మోకింగ్ అలవాటును మానుకుందాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం పిల్లాపాపలతో సుఖశాంతముగా ఉందాం. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులు మన గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు ఎంతో కష్టపడుతున్నారు వారి సేవలు అమూల్యమైనవి వారికి అండగా ఎప్పుడు అయినను మనం అందరము అండగా ఉందాం అని కొనియాడారు, వారి సేవలను దృష్టిలో ఉంచుకొని మహిళా దినోత్సవ సందర్భంగా రోజులం గుర్తు చేసుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అందరికి నమస్కారం

రేపు ది 12.03.2026వ (గురువారం) వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మన నాయకులు మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు. మరియు
శాసన మండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ గార్లు
1.ఉదయం 09:00.గం.లకి నందిగామ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పతకాన్ని ఆవిష్కరిస్తారు.
మరియు
10:00.గం.లకు కంచికచర్ల పట్టణం గొట్టుముక్కల రోడ్డు లోని జెండా స్తూపం వద్ద పార్టీ ఆవిర్భావదినోత్సవ వేడుకలలో పాల్గొంటారు.
కావున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, సానుభూతిపరులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం - నందిగామ.

## జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ సర్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించిన నాయకులు నల్ల జయశంకర్ గౌడ్.

మ హన్ న్యూస్ మార్చ్ 11 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 286 డివిజన్ పరిధిలోని సమాధుల ప్రాంగణంలో కనీస సౌకర్యం లు, మౌలిక వసతులు ఆగు సమాధుల ప్రాంగణాలు నిర్లక్ష్యానికి గురి అయ్యి ఉన్నాయి వాష్ రూమ్ లో ఇబ్బంది, పరిశుభ్రత లేదు, వాష్ రూమ్ల ఇబ్బంది సరిగా నిర్వహణ లేకపోవడం, త్రాగునీటి సౌకర్యం ఇబ్బంది, పాత బోరు పంపు సెట్లు పనిచేయకపోవడం తదితర సమస్యలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వందరోజుల కార్యక్రమం కింద ఈ పనులను వెంటనే ప్రారంభించి టెండర్లు పిలిచి త్వరితగతిన పూర్తి చేయాలని డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు నల్ల శంకర్ గౌడ్ నాయకుల సేవా కమిటీ, ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పులి బలరాం, ప్రముఖ న్యాయవాది కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తుకు పౌరులు




మహాన్ న్యూస్,దుబ్బాక మార్చ్ 11 :

సిద్దిపేట జిల్లా దుబ్బాకమండల పరిధిలో మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గంభీర్ పూర్ లో ఈరోజు స్వపరిపాల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలిగా ఎం. వర్షిని మండల విద్యాధికారిగా ఎం. అభిలాష్ జిల్లా విద్యాధికారిగా ఎం.సాత్విక్ కలెక్టర్ గా ఎన్.నందిత వ్యవహరించారు. మిగతా 5వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జె. ప్రభుదాస్ , చీకోడ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాలరాజ్ సార్ , ప్రధానోపాధ్యాయురాలు వి. మాధవి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు సహఉపాధ్యాయులు బి. శ్రీను , టి. యాదయ్య, బి. బాలకృష్ణ, సి ఆర్ పి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలిక పై అఘాయిత్యం

**మెదక్ :** రాను రాను సమాజంలో మానవత్వం మంటగలిసిపోతుంది. ఆడుకుందామని నమ్మించి పిలిచిన ఓ కామాంధుడు.. తొమ్మిదేళ్ల బాలికపై అఘాయిత్యానికి ఒడిగట్టాడు. ఈ దారుణ ఘటన మెదక్ జిల్లా శివంపేట మండలంలో చోటు చేసుకుంది. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తంచేసిన గ్రామస్థులు.. ఇలాంటి నిచుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. వివరాల ప్రకారం.. శివంపేట మండలం సికింద్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సర్కస్ చూడటానికి వెళ్తున్న తొమ్మిదేళ్ల బాలికను.. అదే గ్రామానికి చెందిన 20 ఏళ్ల చేగురి ఆంజనేయులు అడ్డగించాడు. పక్కింటి వాడే కదా అని ఆ చిన్నారి ఆగింది. దీంతో ఆమెతో మాటలను కలిపిన ఆంజనేయులు.. ఇద్దరం కలిసి దాగుడుమూతలు ఆడుకుందామని మభ్యపెట్టి ఆ బాలికను తన అమ్మమ్మ ఇంటి వైపు తీసుకెళ్లాడు. ఇలా ఆమెను ఎవరూ లేని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు.

## దుబ్బచర్ల లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ప్రైమ్ కేర్ హాస్పిటల్ యాజమాన్యం





మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 11

ఈ రోజు ప్రైమ్ కేర్ హాస్పిటల్ తుక్కుగూడ వారి ఆధ్వర్యంలో దుబ్బచర్ల గ్రామం లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామం లోని రోగులకు ఉచిత వైద్య సేవలు అందించిన డాక్టర్ సౌమ్య మరియు సిబ్బంది. డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ బి పి షుగర్ ఇతర వ్యాధులు ఉన్న వారికి టెస్ట్ లు చేసి వారికి ఉచితంగా మందులు పంపిణి చేశారు. మందులు ప్రతిరోజూ మందులు క్రమం తప్పకుండా వాడి ఆరోగ్యం ని కాపాడుకోవాలి అని సూచించారు. దుబ్బచర్ల గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రైమ్ కేర్ హాస్పిటల్ వారికి ధన్యవాదములు తెలియజేసారు. మా గ్రామ ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితంగా ఇవ్వడం చాలా గర్వకారణం అని చెప్పారు. గ్రామ ప్రజలు అందరు డాక్టర్ ల సలహా ప్రకారం మందులు వాడి ఆరోగ్యం ని కాపాడుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ సురేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహేశ్వరం నూతన పోలీస్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి ని సన్మానించిన గట్టు పల్లి సర్పంచ్ ఉప సర్పంచ్

మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 11



ఈ రోజు గట్టుపల్లి సర్పంచ్ ఎర్ర శంకరయ్య ఉప సర్పంచ్ ఏనుగొండ అజియ్య యాదవ్ మహేశ్వరం నూతన పోలీస్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ లో సర్పంచ్ లు తమకు సహకరించాలని కోరారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొని రావాలి అన్నారు. గ్రామాల్లో చిన్న చిన్న తగాదాలు జరిగిన సమరస్యంగా పరిష్కరించుకోవాలి అన్నారు. సర్పంచ్ శంకరయ్య మాట్లాడుతూ పోలీస్ వారికి తమ గ్రామం తరపున అన్ని విధాలా సహకరిస్తాం అన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న అందరం కలిసి శాంతియుతంగా పరిష్కరించుకుంటామ్ అన్నారు.

## కోతులు కుక్కల గుంపులతో భయభ్రాంతులకు గురవుతున్న గ్రామ ప్రజలు

ఎన్టీఆర్ జిల్లా మహాన్ న్యూస్ నందిగామ ఇంచార్జ్:



నందిగామ నియోజకవర్గం పరిధిలోని స్థానిక మండల కేంద్రమైన కంచికచర్ల పట్టణం అంబేద్కర్ కాలనీ చెందిన ఓ వ్యక్తి కుక్క కాటుకు గురయ్యారు. నిన్నగాక మొన్న హనుమాన్ పేటలో కోతులు వృద్ధురాలిపై దాడి చేసిన సంఘటన మరువకముందే ఇప్పుడు అంబేద్కర్ కాలనీకి చెందిన వ్యక్తి కుక్క కాటుకు గురై గాయపడ్డాడు..పట్టణ పరిధిలో కోతులు కుక్కలు స్వైర విహారం చేస్తూ పలువురిని గాయపరిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతులతో కుక్కలతో గాయాల పాలైన ప్రజలు చికిత్స పొందుతున్నప్పటికీ అధికారులు ఎటువంటి స్పందన రావడంలేదని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి స్థానిక పట్టణంలో గల కుక్కల కోతుల బెడదను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.ప్రభుత్వ వైద్యాధికారిణి సంప్రదించగా కోతులు కుక్కల గాయాలతో ప్రతిరోజు 10 నుంచి 15 మంది హాస్పిటల్ కి తరచూ వస్తూనే ఉన్నారని తెలిపారు. కోతుల కుక్కల గాయాలతో వచ్చినవారికి రాబిస్ వ్యాక్సిన్ ఇచ్చి సరైన వైద్యం అందించడం జరుగుతుందని వారు తెలిపారు.అదేవిధంగా చిన్నారులు వృద్ధులపై కోతులు కుక్కలు ముక్కుమ్మడిగా దాడి చేస్తే ప్రాణాపాయం సంభవించే అవకాశం మెండుగా ఉందని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కుక్కలు కోతుల వృద్ధిని నివారించాలని,స్వైర విహారం చేస్తున్న కుక్కలను కోతులను బంధించి దూరంగా అటవీ ప్రాంతంలోకి తరలించాలని స్థానికులు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

## ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొని పలువురికి గాయాలు.



మహాన్ న్యూస్ మార్చ్ 11 నిర్మల్ జిల్లా ముదోల్ నియోజకవర్గం. బాసర్ రైల్వే స్టేషన్ సమీపంలో బైంసా డిపో కు చెందిన టీజీ 18 టీ-0295 బస్సు టిప్పర్ ఢీకొని పలువురికి గాయాలు. బైంసా డిపో కు చెందిన ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సు టీజీ 18 టీ-0295 నిజామాబాద్ నుంచి బయలుదేరినది. బాసర్ రైల్వే స్టేషన్ దగ్గర మహారాష్ట్ర నుంచి వస్తున్న ఇసుక తిప్పర్ బస్సును ఢీకొంది. ఆర్టీసీ బస్సు ఢీకున్నప్పుడు ఆర్టీసీ బస్సులో 34 మంది ఉన్నారు. డ్రైవర్ తోపాటు ఐదుగురికి గాయాలైనవి. ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న సమాచారం బాసర్ పోలీస్ స్టేషన్ కు ఇవ్వటంతో. బాసర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నవనీత్ సంఘటన స్థలానికి చేరుకొని. గాయపడిన వారికి అంబులెన్స్ ద్వారా బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. టిప్పర్ డ్రైవర్ పరారీలో ఉన్నాడని. కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న సంఘటన స్థలానికి భైంసా డిపో మేనేజర్ చేరుకొని పరిశీలించారు

## 'టిమ్ము' పేరిట డ్రైవర్లపై ఒత్తిడి?

**డ్రైవర్తో పాటు కండక్టర్ డ్యూటీ చేయాలంటూ ఆరోపణలు...**

**ఆర్టీసీ అధికారులపై ఆందోళన**

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక




బాన్సువాడ ఆర్టీసీ డిపోలో 'టిమ్ము' (వన్మ్యాన్ సర్వీస్) పేరిట డ్రైవర్లపై వేధింపులు పెరుగుతు న్నాయని డ్రైవర్లు ఆరోపిస్తున్నారు. డ్రైవర్ డ్యూటీతో పాటు కండక్టర్ డ్యూటీ కూడా చేయాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారని వారు తెలిపారు. డ్రైవర్లు ఇప్పటికే పని ఒత్తిడితో బాధపడు తున్నప్పటికీ, అదనంగా కండక్టర్ బాధ్యతలు కూడా నిర్వర్తించాలని చెప్పడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్హతలు, సీనియారిటీ ఆధారంగా రూపొందించిన జాబితాలో ఉన్న డ్రైవర్లు తప్పనిసరిగా టిమ్ము విధులు నిర్వహించాలని నిబంధనలు పెట్టడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. డ్రైవర్ డ్యూటీ చేయడంతో పాటు కండక్టర్ బాధ్యతలు నిర్వర్తించాలనే ఒత్తిడి పెడుతూ మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని డ్రైవర్లు ఆరోపించారు. ఈ విధంగా బలవంతపు డ్యూటీలు విధించడం మానుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు, టిమ్ము విధులు చేయనని చెప్పిన డ్రైవర్లను ఇతర జిల్లాలకు బదిలీ చేస్తామని అధికారులు బెదిరిస్తున్నారని కూడా ఆరోపించారు. ఈ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా బోధన్ ఆర్టీసీ డిపోలో కొద్ది రోజుల క్రితం ఓ డ్రైవర్పై బలవంతపు డ్యూటీల ఒత్తిడి పెరగడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన చోటుచేసుకున్నట్లు తెలిపారు. తోటి సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి అతడిని కాపాడినట్లు సమాచారం. ఇలాంటి సంఘటనలు బాన్సువాడ డిపోలో పునరావృతం కాకుండా అధికారులు అదనపు డ్యూటీల ఒత్తిడి మానుకోవా లని డ్రైవర్లు కోరుతున్నారు. వారానికి ఆరు రోజులు విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ, అదనపు బాధ్యతలు అప్పగించడం సరైంది కాదని వారు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు డ్రైవర్లపై బలవంతపు ఒత్తిడి మానుకోవాలని, లేదంటే కోర్టును ఆశ్రయించే పరిస్థితి వస్తుందని వారు హెచ్చరిస్తున్నారు.

టిమ్ము విధులు తప్పనిసరి: డిఎం

ఈ విషయంపై బాన్సువాడ ఆర్టీసీ డిపో మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ, సీనియార్టీ ఉన్న డ్రైవర్లు టిమ్ము (వనామ్యాన్ సర్వీస్) విధులు తప్పనిసరిగా నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. డ్రైవర్లకు అవసరమైన శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. విధులు నిర్వర్తించకపోతే ఇతర జిల్లాలకు బదిలీ చేస్తామని బెదిరిస్తున్నారన్న ఆరోపణలను ఆయన ఖండించారు. డ్రైవర్లు తప్పనిసరిగా టిమ్ము విధులు స్వీకరించాలని సూచించారు.

## డ్వాక్రా మహిళలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి-- మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్.




మ హన్ న్యూస్ మార్చ్ 11 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.

కుత్బులాపూర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లో ఉన్న డ్వాక్రా మహిళలకు ఉచిత హెల్త్ చెకప్ క్యాంపులను నిర్వహించాలని ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ నరసింహ గారు మహిళా దినోత్సవ రోజులను అనుసరించి వారి ఆదేశానుసారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్, ఆరోగ్య లక్ష్యంలో భాగంగా 42 లక్షల డ్వాక్రా మహిళలకు ఉచిత హెల్త్ చెకప్, ప్రతి మహిళకు సమగ్ర డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపకల్పన, టీ డయాగ్నస్టిక్ ద్వారా 30 రకాల పరీక్షలు ఆరోనెలల్లో నాలుగు దశల్ల హెల్త్ ప్రోగ్రామ్స్ సద్వినియోగం చేసుకోవాలని శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు.

## రంజాన్ అంటే సోదర భావం, సేవాభారం, సమానత్వం శ్రీ కొలను హనుమంత రెడ్డి కాంగ్రెస్.




మ హన్ న్యూస్ మార్చ్ 11 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని అంబేద్కర్ నగర్ మసీదు లో నిర్వహించిన తోఫా పంపిణీ కార్యక్రమానికి, మసీదు కమిటీ ఆహ్వానం మేరకు శ్రీ కొలను హనుమంత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై తోఫా పంపిణీ కార్యక్రమాన్ని ఆనంద ఉత్సవాలతో అందరి సమక్షంలో జరుపుకోవడంలో తన వంతు పాత్రను పోషించినాడు. ఈ కార్యక్రమానికి 131 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, జాకీర్, సురేందర్ రెడ్డి, రమేష్, కుమార్, భగవాన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మజీద్ కమిటీ వారు సలీం, మార్బుల్, ఖయ్యూం, అక్బర్, అన్వర్, సమని, గ నీ, ఆ జాబ్, జానీ, షరీఫ్, జిప్పి, ప్రదీప్, ఫోటో స్టూడియో రాజు, దళిత సంఘం రాజు, యాశ బోయిని రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముస్లిం సోదరుల సమస్యలను పరిష్కరించడానికి ఎల్లవేళల కృషి చేస్తానని తెలిపారు.

